క్లుప్తంగా

మొక్కలు నాటి, సంరక్షించాలి



నిజామాబాద్‌నాగారం: వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలోని పలు డివిజన్లలో గురువారం ఆయన పర్యటించారు. ముబారక్‌నగర్‌లో మొక్కలు నాటి, కార్యక్రమాన్ని పరిశీలించారు. మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత పక్కాగా ఉండాలన్నారు. అనంతరం మానిక్‌బండార్‌లో ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. మానిక్ బండార్ చౌరస్తాలో వర్షపు నీరు ఆగకుండా తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ శంకర్, కార్పొరేటర్, సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవం

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి, గౌరారం గ్రామంలో గురువారం భీంగల్ ఎక్సైజ్ సర్కిల్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గౌడ సంఘం సభ్యులతో కలిసి సుమారు వెయ్యి ఈత మొక్కలను నాటారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ ఫయాజ్, కానిస్టేబుల్ మహేష్, సంజీవ్, కార్యదర్శి సుశీల పాల్గొన్నారు.

బంజారా భాషకు గుర్తింపు ఇవ్వాలి



నిజామాబాద్‌నాగారం: దేశ వ్యాప్తంగా పదికోట్ల మందికిపైగా బంజార(లంబాడీ) ప్రజలు నివాసం ఉంటున్నా వారి భాషకు గుర్తింపు లేదని, వెంటనే గుర్తింపు కల్పించాలని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. వినాయక్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ప్రసారమయ్యే వివిధ సామాజిక చైతన్య కార్యక్రమాలు వివిధ ప్రాంతీయ భాషలలో ప్రసారమవుతున్నందున, కనీసం రెండు గంటల పాటు చైతన్యకార్యక్రమాలు బంజారా భాషలో ప్రసారమయ్యేలా ప్రభుత్వాలు కృషి చేయలన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ లాల్, రాజేందర్, మురళి తదితరులున్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



మోపాల్: సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్‌చేశారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రుణమాఫీ చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు అగ్గు ఎర్రన్న, గంగాధర్, చిన్నయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్యశిబిరం



మోపాల్: మండలంలోని మంచిప్పలోగల జ్ఞానోదయ హైస్కూల్‌లో గురువారం శీను నాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలోఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, కిట్లను అందజేశారు. వైద్యులు ఎల్ కావేరి, భక్తి, ప్రిన్సిపాల్ దేవ శంకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల తొలగింపు

బోధన్‌టౌన్: బోధన్ ఆర్టీసీ డిపో స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను కోర్టు ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు పోలీసు బందోబస్తు సహాయంతో గురువారం జేసీబీతో తొలగించారు. డిపో స్థలంలో అక్రమంగా వెలిసిన దుకాణాలను తొలగించాలని నిర్వాహకులకు గత రెండు నెలల నుంచి కోర్టు నుంచి నోటీసులు జారీ చేసినా స్పందించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. పట్టణ సీఐ వీరయ్య పర్యవేక్షణలో పోలీసుల పహారాతో దుకాణాలను తొలగించినట్లు పేర్కొన్నారు. డిపో ఆవరణలో అక్రమంగా ఏర్పాటు చేసిన రెండు దుకాణాల్లో ఒక దుకాణం ఆర్టీసీ ఉద్యోగిది కావడం గమనార్హం.





గుండారంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. సీఎం రేవంత్, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

రుణమాఫీ చరిత్రాత్మకమైనది

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం
- ఊరూరా కాంగ్రెస్ శ్రేణులు, రైతుల సంబురాలు

నిజామాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం చరిత్రాత్మకమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రూరల్ మండలంలోని గుండారం గ్రామంలోగల ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరంగల్ డిక్లరేషన్‌లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తారని అని అన్నారని దానికంటే ముందుగానే రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. ఏకకాలంలో రుణమాఫీచేస్తే బీఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు రాజీనామా చేస్తానని అన్నారని ఆ మాటను నిలబెట్టుకోవాలని సవాల్ విసిరారు. అంతకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని అడిషనల్ కలెక్టర్ అంకిత్‌తో కలిసి వీక్షించారు. రైతులు ఎమ్మెల్యేను సన్మానించారు.

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి/ఇందల్వాయి/ జక్రాన్‌పల్లి/మోపాల్: రైతులకు రుణమాఫీ అమలు కావడంతో గురువారం రూరల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రసంగాన్ని రైతులు ఆసక్తిగా విన్నారు. ఆయా మండలాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



నడిపల్లిలో..



జక్రాన్‌పల్లి మండలంలో..



నగరంలో..



మోపాల్ మండలంలో..



సిరికొండలో..



హోన్నాజీపేటలో ..



ఇందల్వాయిలో..



ముల్లంగి(బి) గ్రామంలో..

ఘనంగా ఊర పండుగ



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఊర పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతల నూతన రాతి విగ్రహాలకు పూజలు చేసి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. కుల సంఘాల వారీగా బోనాలు తీసి అమ్మవార్లకు సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు అలరించాయి. వీడీసీ చైర్మన్ రాంరెడ్డి, గంగారెడ్డి, భాస్కర్, నవీన్, భానుచందర్, గంగాధర్, నర్సయ్య పాల్గొన్నారు.

వైభవంగా తీజ్ వేడుకలు

ధర్పల్లి: మండలంలోని మద్దుల్ తండా, గుడితండా, ఇంద్రానగర్ తండా, చెరువు తండాలో గురువారం తీజ్ పండుగను గిరిజనులు వైభవంగా నిర్వహించారు. ముందుగా తండావాసులు సేవాలాల్ మహారాజా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పెళ్లికాని యువతులు తొమ్మిది రోజులపాటు నిష్ఠతో గోధుమలను బుట్టలో నానబెట్టి, బుట్ట వద్ద ప్రతిరోజు పూజలు నిర్వహించారు. అనంతరం యువతులు వెదురు బుట్టలో పెరిగిన గోధుమ మొలకలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

ఆధ్యాత్మికం



గ్రామదేవతలకు జలాభిషేకాలు



ఇందల్వాయి: మండలంలోని గన్నారంలో గురువారం గ్రామ దేవతలకు గోదావరి జలాలతో గ్రామస్తులు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా వెళ్లి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వర్షాలు సరిగా కురవకపోవడంతో, వర్షాలు సమృద్ధిగా కురవాలని అభిషేకాలు నిర్వహించినట్లు గ్రామపెద్దలు తెలిపారు.

గురుచరిత్ర పారాయణం



నిజామాబాద్‌రూరల్: మండలంలోని మల్లారం గ్రామ శివారులో గల శ్రీదత్త నిర్మలాశ్రమాలమంలో గురువారం త్రయాహ్నిక శ్రీగురుచరిత్రపారాయణం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌శర్మ పేర్కొన్నారు. మూడు రోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తామని, గురుపౌర్ణమి రోజున ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అన్నదానం చేపడుతారని ఆలయ వ్యవస్థాపకుడు సాంబయ్యశాస్త్రి వివరించారు.

సంక్షిప్తం

రాయల చంద్రశేఖర్‌కు ఘన నివాళి



ఖలీల్‌వాడి: నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నాయకుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. చంద్రశేఖర్ ఆశయాల సాధనలో పయనించడమే నిజమైన నివాళి అన్నారు. నాయకులు సాయగౌడ్, సుధాకర్, కిషన్, మురళి, రవీందర్, సంధ్యారాణి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..



సిరికొండ: మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు రాయల చందరశేఖర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఐఎఫ్‌టీయూ మండల కార్యాలయంలో చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అలర్పించారు. నాయకులు రమేష్, సాయారెడ్డి, లింబాద్రి, రమ, గంగవ్వ, రమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నేతలకు పోలీసుల నోటీసులు



ఖలీల్‌వాడి: నగరంలోని సీపీఎం, సీఐటీయూ నాయకులకు గురువారం పోలీసులు నోటీసులు అందజేసి, హౌజ్ అరెస్టు చేశారు. ఆశా వర్కర్ల సమస్యలపై సీఐటీయూ పిలుపు మేరకు నిజామాబాద్‌లో ఎమ్మెల్యేల ఇంటివద్ద శాంతియుతంగా ధర్నాలకు పిలుపునిచ్చారు. దీంతో ధర్నాల్లో పాల్గొనకుండ పలువురికి పోలీసులు హౌజ్ అరెస్టు చేశారు.

పీడీఎస్‌యూ నాయకులకు..



ఖలీల్‌వాడి: నేడు హైదరాబాద్ నాంపల్లిలో జరగనున్న జీపీఎస్సీ సత్యాగ్రహ దీక్షల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు గురువారం అర్ధరాత్రి పీడీఎస్‌యూ నేతలకు నోటీసులు జారీ చేశారు. పీడీఎస్‌యూ నాయకులు జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాపాలనలో ప్రశ్నించే గొంతుకలపైన ధర్నాలో పాల్గొనకుండా నోటీసులు నియంత పాలనకు నిదర్శనమన్నారు.

రక్తదాన శిబిరం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పీఆర్టీయూ భవన్‌లో గురువారం జిల్లా అధ్యక్షుడు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, శంకర్, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రవీందర్, ధనరాజ్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, ప్రసాద్, సుధీర్ పాల్గొన్నారు

గుంతలో దిగబడిన స్కూల్ బస్సు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గాయత్రి నగర్‌లో గురువారం ఓ ప్రయివేటు పాఠశాలకు చెందిన బస్సు గుంతలో దిగబడింది. విద్యార్థులతో పాఠశాలకు వెళుతున్న బస్సు రోడ్డు పక్కన మట్టి రోడ్డు ఉండడంతో ఆ గుంతలో దిగబడింది. వెంటనే విద్యార్థులను బస్సు నుంచి దించారు. పాఠశాలకు తరలించారు. ఎవరికి ప్రమాదం జరగలేదు.

డంపింగ్‌యార్డు ఎదుటే చెత్త



నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాగారంలో ఉన్న డంపింగ్‌యార్డులో చెత్త గుట్టలుగుట్టలుగా పేరుకపోతుంది. వర్షాలు పడడంతో వాహనాలు సైతం లోనికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో చెత్త వాహనాలు చెత్తను డంపింగ్‌యార్డు ఎదుట గల రోడ్డుపై వేస్తున్నారు. డంపింగ్‌యార్డులో చెత్తను క్లీన్‌చేయడానికి ఉండే ట్రాక్టర్, జేసీబీ వాహనాలు చెడిపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. మున్సిపల్ కమిషనర్ పర్యటించిన డంపింగ్ యార్డులో పరిస్థితులు మారడం లేదని ఉద్యోగులు, కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సాహంగా మెహందీ, హెయిర్‌స్టైల్ పోటీలు



మెహందీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా విద్యార్థినులకు మెహందీ, హెయిర్ స్టైల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో క్యాంపస్‌లోని వివిధ విభాగాలకు చెందిన 40 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని మెహందీ, హెయిర్ స్టైల్ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈవెంట్ మేనేజర్లుగా జాదవ్ తేజకుమారి, మలావత్ లక్ష్మి, శక్కర్ల మేఘశ్రీ వ్యవహరించారు. ఈవెంట్ మెంటార్‌గా ప్రొఫెసర్ సీహెచ్ ఆంజనేయులు పోటీలను పర్యవేక్షించారు. న్యాయనిర్ణేతలు ప్రొఫెసర్ అపర్ణ, డాక్టర్ వాణి, డాక్టర్ రాజేశ్వరి విజేతలను ఎంపిక చేశారు. మెహందీ పోటీల్లో సీహెచ్ శ్వేత (ప్రథమ), ఎం.లావణ్య (ద్వితీయ), భాగ్యశ్రీ (తృతీయ), హెయిర్ స్టైల్ పోటీల్లో సృజన (ప్రథమ), ఇస్రత్ నాజ్ (ద్వితీయ), సనా (తృతీయ) బహుమతులు సాధించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఆశా వర్కర్ల డిమాండ్
- ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద ధర్నా

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వారు సీఐటీయూ ఆధ్వర్యంలో నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ ఇంటి వద్ద, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కార్యాలయం వద్ద ధర్నాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేలకు వారు వినతిపత్రాలు అందజేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఆశల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తానని హామీ ఇచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి నూర్జహాన్, మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఫిక్సడ్ వేతనం రూ. 18,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్నికల విధులకు, వివిధ పరీక్షల సందర్భంగా ఆశలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలి. లేదంటే ఈనెల 22న కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. యూనియన్ ప్రతినిధులు సురేఖ, రమ, పద్మ, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.





అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ ఇంటి ముందు ధర్నా చేస్తున్న ఆశలు.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతి..

'నిజామాబాద్ బోనం' సీడీ ఆవిష్కరణ

సుభాష్‌నగర్: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం 'నిజామాబాద్ బోనం' వీడియో సాంగ్ సీడీని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాల్లో ముఖ్యమైన బోనాల పండుగ విశిష్ఠతను తెలియజేసేలా వీడియో సాంగ్‌ను సాయి లహరి స్టూడియో రూపొందించడం అభినందనీయమన్నారు. పాట వీడియో షూటింగ్, ఎడిటింగ్ అద్భుతంగా ఉందని, పాట బృందాన్ని అభినందించారు. సింగర్ సాయి లవోలా, అంజలి, క్రాంతికుమార్, కొరియోగ్రాఫర్ తోట ప్రశాంత్, కెమెరామెన్ వెంకట్ వర్మ, మ్యూజిక్ విజయ్ ఐలేని, ఆర్ట్ డైరెక్షన్ క్రాంతికుమార్, రాజు, లవోలా స్టూడియో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



సిరికొండలో మాట్లాడుతున్న సీఐ భిక్షపతి



నగరంలో మాట్లాడుతున్న పోలీసులు

సాక్షి నెట్‌వర్క్: యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈమేరకు గురువారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలోని పలు మండలాలు, గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు బానిసైనవారు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత స్థానంలో నిలబడాలని సూచించారు.



కులాస్‌పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



విఠలేశ్వర నగర్‌లో..

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,000	వెండి (కిలో)	95,500
22 క్యారెట్స్	69,050		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	48	70	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	25	50	దోసకాయ	15	30
దొండకాయ	10	20	ఆలుగడ్డ	30	50
జిర్నినుకాయ	60	90	గోబిగడ్డ	35	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	50	75			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి-2898 2డీ(తెలుగు) - 1.00, 7.25
స్క్రీన్-2	భారతీయుడు-2(తెలుగు) -10.00 కల్కి-2898 2డీ(తెలుగు) -4.10, 10.40 - డార్లింగ్(తెలుగు)-1.15
స్క్రీన్-3	కల్కి-2898 2డీ(తెలుగు) -10.20 భారతీయుడు-2(తెలుగు)-1.45,10.45 డార్లింగ్(తెలుగు)-7.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి-2898 ఏడీ(3డీ తెలుగు)- 11.00,6.30 కల్కి-2898 ఏడీ(హిందీ)-2.45 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	బాడ్‌న్యూస్(హిందీ)-10.45, 1.50,7.25,10.30 కిల్(హిందీ)- 4.55
స్క్రీన్-3	ట్విస్టర్స్(ఇంగ్లీష్)-10.15 డార్లింగ్(తెలుగు)-1.05,7.00,10.20 జెస్ట్ ఏ మినిట్(తెలుగు)- 4.25
స్క్రీన్ -4	డార్లింగ్(తెలుగు)-10.40 ట్విస్టర్స్(ఇంగ్లీష్)-2.00 7.30 ది బర్త్‌డే బాయ్(తెలుగు)-4.50 పేక మెడలు(తెలుగు)-10.20
దేవి	భారతీయుడు-2 (తెలుగు)
నటరాజ్	క్రైమ్ రీల్ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)